తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
05 జూలై 2026
పేజీలు : 8
Follow :

# నాయీ బ్రాహ్మణ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



వేములవాడ(జనంసాక్షి):వేములవాడ నాయీ బ్రాహ్మణ ఓనర్స్ ,వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు సమావేశమై ప్రస్తుతం పెరుగుతున్న నిర్వహణ వ్యయాలను దృష్టిలో ఉంచుకుని హెయిర్ కటింగ్, షేవింగ్ తదితర సేవల ధరలను పెంచుతున్నట్లు నిర్ణయించారు.సంఘం నూతన అధ్యక్షుడిగా సముద్రాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సూత్రం శ్రీనివాస్, ఇన్నారం రమేష్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం తిరుపతి, సంయుక్త కార్యదర్శిగా కొత్వల నర్సింహులు, కోశాధికారిగా వెలిశాల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా సూత్రం రమేష్, కళ్యాణం లక్ష్మణ్, గంగిపల్లి రవి, వెల్దిరాజు, సారం పెల్లి సంతోష్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ, సభ్యుల సంక్షేమం, వృత్తి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించే దిశగా సంఘం పనిచేస్తుందని, పెరిగిన ఖర్చులకు అనుగుణంగానే సేవల ధరలను సవరించాల్సి వచ్చిందని వివరించారు. సంఘ అభివృద్ధికి సభ్యులంతా ఐకమత్యంతో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రైల్వే రాయితీ పాసులు పునరుద్ధరించాలి

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు టీఎస్‌జేయూ వినతి**

**టీఎస్‌జేయూ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ -కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్**



**కరీంనగర్ బ్యూరో, జులై 04 (జనంసాక్షి) :** జర్నలిస్టులకు గతంలో అమలు లో ఉన్న రైల్వే రాయితీ పాసుల సౌకర్యాన్ని పునరుద్ధరించి, దేశ వ్యాప్తంగా అర్హులైన పాత్రికేయులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) ప్రతినిధులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని కోరారు. ఈ మేరకు టీఎస్‌జేయూ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ నేతృత్వంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూదుల వెంకటరమణ ప్రతినిధి బృందం కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసింది. ప్రజాస్వామ్యం లో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నందున వార్తల సేకరణ, ప్రజా సమస్యల పరిశీలన, అధికారిక కార్యక్రమాల కవరేజీ కోసం తరచూ ప్రయాణాలు చేయాల్సి వస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు రైల్వే రాయితీ పాసులు మళ్లీ అమలు చేస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో టీఎస్‌జేయూ, ఉపాధ్యక్షుడు పడకంటి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గాండ్ల శేఖర్, నాయకుడు సుద్దాల భాస్కర్, ఈసీ సభ్యుడు చింతం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధికి రూ. 1.41 లక్షల విరాళం

**అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులు**




**వేములవాడ, జులై 4 (జనంసాక్షి):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి, విస్తరణ పనుల కోసం ఎన్ఆర్ఐ భక్తులు భారీ విరాళం అందించారు. అమెరికాలో స్థిరపడిన వరంగల్ వాస్తవ్యులు జాట్లింగ్ కిరణ్ కుమార్, లక్ష్మి లావణ్య దంపతులు స్వామివారి ఆలయానికి రూ. 1,41,000 నగదును విరాళంగా అందజేశారు. శనివారం ఆలయానికి చేరుకున్న ప్రవాస భారతీయ దంపతులు రాజన్నను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో కార్యనిర్వాహణాధికారి రమాదేవికి ఈ విరాళానికి సంబంధించిన నగదును వారు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆ దంపతులకు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనం అందించి, లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ వ్యసనంతో

# మహిళ కిడ్నాప్, దోపిడీ, హత్యాయత్నం

**నిందితుడిని అరెస్ట్ చేసిన కరీంనగర్ పోలీసులు**

**కరీంనగర్ బ్యూరో, జులై 4 (జనంసాక్షి) :** ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్‌లో భారీగా డబ్బులు నష్టపోయి అప్పుల ఒత్తిడితో మహిళను కిడ్నాప్ చేసి, బంగారు ఆభరణాలు దోచుకుని హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. జూలై 1న టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్ద కూలీ పనికి వేచి ఉన్న గంగాధర లక్ష్మి (55) అదృశ్యమైన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, గొల్లపల్లి గ్రామానికి చెందిన ధమ్మ దినేష్ రెడ్డి (21)ను నిందితుడిగా గుర్తించారు. జియో లాటరీ వంటి ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, కలర్ ట్రేడింగ్ గేమ్స్‌లో సుమారు రూ.4 లక్షలు నష్టపోయి, లోన్ యాప్‌ల అప్పుల ఒత్తిడితో నేరానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. నిందితుడు బాధితురాలిని ర్యాపిడో బైక్‌పై నుస్తులాపూర్ శివారుకు తీసుకెళ్లి దాడి చేసి రెండు బంగారు పుస్తెలు, ఐదు బంగారు గుండ్లు, ఒక చెవిపోగు, 20 గ్రాముల వెండి మట్టెలను దోచుకున్నాడు. అనంతరం ఆమెను వ్యవసాయ బావిలోకి తోసి హత్యాయత్నం చేశాడు. అయితే బాధితురాలు బావిలోని తాడును పట్టుకుని ప్రాణాలు నిలబెట్టుకోగా, మరుసటి రోజు రైతులు రక్షించి ఆసుపత్రికి తరలించారు. సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా ఫుటేజ్, సెల్‌ఫోన్ విశ్లేషణ ఆధారంగా మార్కెట్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, మోటార్ సైకిల్, రూ.5,000 నగదు, వెండి మట్టెలను స్వాధీనం చేసుకున్నారు. విక్రయించిన బంగారు ఆభరణాలను నగల వ్యాపారి వేణు మనోహర చారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు.ప్రజలు ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని, అపరిచితులను నమ్మి ఒంటరిగా వెళ్లవద్దని పోలీసులు సూచించారు. ఈ కేసును ఛేదించిన ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు కె. రామచందర్ రావు, తిరుమల్, ఎస్సైలు సుమన్, చేరాలు, భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ జ్ఞానేశ్వర్, కానిస్టేబుళ్లు లక్ష్మిపతి, రాజ్‌కుమార్, ప్రశాంత్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.




# సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు




**రామడుగు(జనంసాక్షి):** జాతీయ వ్యవసాయం ప్రకృతి మిషన్ పథకం ద్వారా మండలంలోని శానాగర్ గ్రామ రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు జరిగింది. గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వ్యవసాయ డాట్ మిషన్ సెంటర్ శాస్త్రవేత్తలు మధుకర్ ,సాయికుమార్ హాజరై మాట్లాడుతూ వారికి సేంద్రియ వ్యవసాయం విధానం, లాభాల గురించి రైతులకు వివరించారు. పురుగుమందులు వాడడం వల్ల భూసారం దెబ్బతిని భూమి సహజత్వాన్ని కోల్పోతుందని దీనివల్ల రాబోయే తరంలో పంటలు పండవని వివరించారు. సహజ సిద్ధంగా లభించే చెట్ల ద్వారా కషాయాలు తయారు చేసుకుని పంటలకు పిచికారి చేయాలని కోరారు. కషాయాలు తయారు చేసే విధానాలు రైతులకు వివరించారు. గ్రామంలో ఉత్సాహం గల రైతులు జాతీయ పకృతి మిషన్ పద్ధతులు పాటిస్తూ వ్యవసాయం చేయడానికి శాస్త్రవేత్తలు అధికారులు పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి , ప్రభావతి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి అర్చన, మాజీ సర్పంచ్ లు సైన్ల నర్సింగం గునుకొండ అశోక్ కుమార్, ఉప సర్పంచ్ చిరుత అంజయ్య పంచాయతీ కార్యదర్శి పున్న మధుసూదన్, కృషిసఖి పోలు మల్లీశ్వరి, రైతులు ఎడ్ల మోహన్, మినుకుల తిరుపతి, చిరుత ఎల్లయ్య, మాడిశెట్టి అనిల్, పార్లపల్లి శంకర్ ,చిరుత రమేష్, కొత్త అనిల్, సైన్ల రామచంద్రం, మినుకులవెంకటేష్ ,కొత్త నరేష్, తమ్ముడి అరుణ్, మోడీ వెంకటేష్ ,పార్లపల్లి లచ్చయ్య, పర్లపెల్లి రామకృష్ణ ముధం రవీందర్ పోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య జయంతి వేడుకలు

## ఘనంగా నిర్వహించిన ఆర్టీసీ కరీంనగర్ రీజియన్

**కరీంనగర్ టౌన్, జూలై 4, ( జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కరీంనగర్ రీజియన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బి. రాజు రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోశయ్య ప్రజా జీవితంలో నిజాయితీ, నిరాడంబరత, ఆర్థిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని, ప్రజాసేవలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతిరెడ్డి, కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి కె. యుగంధర్ రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ఎం. సంపత్ కుమార్, సూపర్వైజర్లు ఎ. వీరస్వామి, బి. సత్తయ్య, జి. శ్రీధర్తో పాటు జోనల్, రీజనల్ కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొని రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.



## ఖమ్మంకు బదిలీ అయిన కరీంనగర్ ఆర్టీసీ జోనల్ ఆస్పత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. ఏ.వి. గిరిసింహారావు

**కరీంనగర్ టౌన్, జూలై 4, ( జనం సాక్షి)**
కరీంనగర్ ఆర్టీసీ జోనల్ ఆస్పత్రి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. ఏ.వి. గిరిసింహారావు ఖమ్మం ఆర్టీసీ ఆస్పత్రికి బదిలీ అయ్యారు. కరీంనగర్లో దాదాపు ఏడాదిన్నర పాటు విధులు నిర్వహించిన ఆయన ఆస్పత్రి అభివృద్ధికి విశేష కృషి చేశారు.
ఆయన హయాంలో డిజిటల్ మానిటర్లు, మొబైల్ ఎక్స్రే, స్కానింగ్, ఎమర్జెన్సీ కేర్ యూనిట్, డే కేర్ సెంటర్, సిస్మెక్స్ అనలైజర్తో కూడిన ల్యాబ్, సిబ్బంది నియామకం, అప్రోచ్ రోడ్, అవెన్యూ ప్లాంటేషన్, బ్యాక్ గేట్, సైన్బోర్డులు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసి ఆస్పత్రి రూపురేఖలను మార్చారు. ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలు రిటైర్డ్ ఉద్యోగులకు ఉపయోగపడుతున్నాయి.ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ బి. రాజు, డిపో మేనేజర్ శ్రీనివాస్ డా. గిరిసింహారావును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది విజయసుధారాణి, జ్యోతి, రమణారెడ్డి, శ్యామల, రయీజ్, శ్రీనివాస్, చారి, అజయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. గిరిసింహారావు మాట్లాడుతూ, కరీంనగర్లో సేవలందించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఉన్నతాధికారుల సహకారంతో ఆస్పత్రి అభివృద్ధికి కృషి చేసే అవకాశం లభించిందన్నారు. సరస్వతీ పుష్కరాలు, వేములవాడ మహాశివరాత్రి, మేడారం జాతర సందర్భంగా ప్రత్యేక వైద్య శిబిరాల నిర్వహణ తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. తనకు సహకరించిన అధికారులు, ఆస్పత్రి సిబ్బంది, ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

**కరీంనగర్ టౌన్, జూలై 4 (జనం సాక్షి)**
విద్యార్థుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు మెహర్నగర్లోని వింధ్యావాలీ హైస్కూల్లో శనివారం ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ మైనర్లు డ్రైవింగ్ చేయడం చట్టవిరుద్ధమని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు. హెల్మెట్, సీట్బెల్ట్ వినియోగం ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులు, జీబ్రా క్రాసింగ్లను తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యుల్లోనూ ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీసులకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.





## ఆంజనేయ స్వామి దర్శించుకున్న జి.బస్వారెడ్డి

**మల్యాల జూలై 3 (జనంసాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీగా జి. బస్వారెడ్డి దర్శించుకున్నారు. అధికారులు,అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి శేషవస్త్రం తో సత్కరించి ఆశీర్వదించారు.కార్యక్రమంలో ఎస్సై సందీప్, సూపరిండెంట్ సునీల్, చంద్రశేఖర్,టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ రోడ్డు ప్రమాద బాధితుడు మృతి.. నిందితుడి అరెస్ట్



**కరీంనగర్ రూరల్, జూలై 4, ( జనం సాక్షి)**
కరీంనగర్ రూరల్ పోలీస్స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో ఇప్పటికే నమోదైన కేసులో సంబంధిత చట్టపరమైన సెక్షన్లు చేర్చి పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం, జూన్ 21న రాత్రి రజ్వీ చమన్ సమీపంలో మునావర్ హుస్సేన్ (59), మక్బూల్ హుస్సేన్ (60) రోడ్డు దాటుతుండగా కరీం పాషా అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపిన మోటార్సైకిల్ వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.ఈ ఘటనపై కబీర్ హుస్సేన్ ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేశారు. గాయపడిన మునావర్ హుస్సేన్ను కరీంనగర్లోని భద్రకాళి ఆసుపత్రిలో చేర్పించగా, మక్బూల్ హుస్సేన్ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్కు తరలించారు.చికిత్స పొందుతున్న మునావర్ హుస్సేన్ శనివారం ఉదయం తలకు తీవ్ర గాయాల కారణంగా మృతి చెందాడు. దీంతో ఆయన కుమారుడు కబీర్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే నమోదైన కేసులో తగిన చట్టపరమైన సెక్షన్లు చేర్చి ఆల్టరేషన్ మెమో జారీ చేశారు.పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాదానికి కారణమైన నిందితుడు కరీం పాషాను అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ రూరల్ పోలీసుల ఉక్కుపాదం

### రెండు ట్రాక్టర్లు సీజ్.. నలుగురు నిందితులపై కేసులు నమోదు.. కోర్టుకు తరలింపు

**కరీంనగర్ రూరల్, జూలై 4 ( జనంసాక్షి)**
అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ రూరల్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. శనివారం ఉదయం నిర్వహించిన ప్రత్యేక పెట్రోలింగ్లో రెండు వేర్వేరు ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, గోపాల్ పూర్ ఎక్స్రోడ్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో గొల్లపల్లి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి కరీంనగర్లో విక్రయించేందుకు తీసుకెళ్తున్న ట్రాక్టర్ను ఆపి తనిఖీ చేశారు. ట్రాక్టర్లో ఇసుక లోడుతో పాటు ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్ను సీజ్ చేసి డ్రైవర్, యజమానిని అదుపులోకి తీసుకుని పోలీస్స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు.అనంతరం షమీర్ దాబా సమీపంలో మరో ట్రాక్టర్ శ్రీనివాస్నగర్ ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గుర్తించి ఆపి తనిఖీ చేశారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో ఆ ట్రాక్టర్ను కూడా స్వాధీనం చేసుకుని డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేశారు.ఈ రెండు ఘటనల్లో మొత్తం నలుగురు నిందితులు వరికొప్పుల తిరుపతి, వరికొప్పుల ఆంజనేయులు (గొల్లపల్లి గ్రామం), వర్షం హరీష్, కొత్తూరి తిరుపతి (శ్రీనివాస్నగర్, మానకొండూరు మండలం)లను అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే తదుపరి చర్యల నిమిత్తం తహసీల్దార్ ఎదుట కూడా హాజరుపరచనున్నట్లు వెల్లడించారు.





# 41 లక్షలతో 49వ డివిజన్‌లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శ్రీకారం

## నగరాభివృద్ధికి ప్రాధాన్యం : నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ బ్యూరో, జులై 4 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.41 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ బండి సంజయ్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉండిపోయిన రోడ్డు కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని రూ. 41 లక్షల నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 49వ డివిజన్‌లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కొత్త పైప్‌లైన్ మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా మురుగు కాలువల పూడికతీత పనులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రూ.50 కోట్ల యుఐడిఎఫ్ నిధులతో నగరంలోని 66 డివిజన్లలో అభివృద్ధి పనులను రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా 49వ డివిజన్ అభివృద్ధి కోసం అదనంగా రూ.50 లక్షలు కేటాయించామని, త్వరలోనే ఆ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు నగరపాలక సంస్థ ప్రాధాన్యం ఇస్తోందని, కరీంనగర్‌ను మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ , 48వ డివిజన్ కార్పొరేటర్ కర్రే పద్మ అనిల్ కుమార్, ఇతర కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సంతోషిమాత దేవాలయ చైర్మన్ కొక్కిరాల సాగర్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంతోష్ నగర్ ప్రజలుసంతోష్ నగర్ తదితరులు పాల్గొన్నారు.

# మీ బూత్-మీ బాధ్యత బిఎల్‌ఎల పాత్ర అత్యంత కీలకం

## రామగుండం పట్టణ బిఎల్‌ఎ సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**అంతర్గాం, జనంసాక్షి :** రామగుండం నియోజకవర్గంలోని, 25, 26, 27, 28, 29, 30 డివిజన్ల బూత్ లెవెల్ ఏజెంట్ల (బిఎల్‌ఎ)ల రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ హాజరై, తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్‌ఐఆర్ ప్రక్రియపై బిఎల్‌ఎలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, ప్రతి అర్హులైన ఓటరు జాబితాలో పేరు ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి బూత్ స్థాయిలో పార్టీ నాయకులు, బిఎల్‌ఎలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు, బిఎల్‌ఎ ల పాత్ర అత్యంత కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీ లు టిఆర్‌ఎస్ పార్టీ అభిమానుల ఓట్లు తొలిగించాలని కుట్ర చేస్తున్నారు కాబట్టి బీ ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సమావేశం లో రామగుండం పట్టణ బిఆర్‌ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ లకు ఐడి కార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకురాలు, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, 26వ డివిజన్ కార్పొరేటర్ బాదావత్ నర్సమ్మ--సారయ్య నాయక్, మాజీ కార్పొరేటర్ నారాయణదాసు మారుతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### డ్యామ్ కట్టపై దొరికిన రూ.2 లక్షల ఫోన్లు బాధితుడికి అప్పగింత

#### లేక్ పోలీసుల నిజాయితీకి ప్రశంసలు



**కరీంనగర్ టౌన్, జులై 4 (జనంసాక్షి) :** కరీంనగర్ డ్యామ్ కట్టపై పెట్రోలింగ్ నిర్వహిస్తున్న లేక్ పోలీసులు దొరికిన సుమారు రూ.2 లక్షల విలువైన రెండు ఖరీదైన మొబైల్ ఫోన్లను యజమానికి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. శనివారం లేక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డ్ శ్రీనివాస్ డ్యామ్ కట్టపై పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఐఫోన్ 16 ప్రో, శాంసంగ్ జెడ్ ఫోల్డ్--6 మొబైల్ ఫోన్లు కనిపించాయి. వెంటనే వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం, స్థానిక సమాచారం ఆధారంగా యజమాని వివరాలను గుర్తించారు. ఆ ఫోన్లు కరీంనగర్‌కు చెందిన షేక్ సఫియుద్దీన్‌కు చెందినవిగా నిర్ధారించి, అతడిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సురక్షితంగా అప్పగించారు. పోగొట్టుకున్న విలువైన ఫోన్లు తిరిగి అందడంతో షేక్ సఫియుద్దీన్ పోలీసుల నిజాయితీ, వేగంగా స్పందించిన తీరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లేక్ పోలీస్ ఆర్‌ఎస్‌ఐ రమేష్ మాట్లాడుతూ, డ్యామ్, పర్యాటక ప్రాంతాలకు వచ్చే ప్రజలు తమ విలువైన వస్తువులు, నగదు, మొబైల్ ఫోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వస్తువులు పోగొట్టుకునే అవకాశాలు ఉంటాయని హెచ్చరించారు. సకాలంలో స్పందించి నిజాయితీ చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డ్ శ్రీనివాస్‌లను నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, స్థానికులు అభినందించారు.

### జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీపీజీ కళాశాలలో డిగ్రీ దూరవిద్యలో ప్రవేశాలు

#### కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎస్ ఓ కుమార్, కో ఆర్డినేటర్ డాక్టర్ కె.రాజేంద్రం



**జమ్మికుంట, జులై 04 (జనం సాక్షి) :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీడ పీజీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ దూరవిద్యలో బీఏ,బీకాం, బీఎస్సీ కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ ఓ కుమార్,కోఆర్డినేటర్ డాక్టర్ కే రాజేంద్రం లు తెలిపారు. ఈ ప్రవేశాలకు చివరి తేదీ 7.8.2026 లోగా దరఖాస్తు చేసుకోగలరని అన్నారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న వారు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. విద్యార్థులు సమాచారం కొరకు 7382929775 నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



### భిక్కనూరులో అంగన్వాడి చిన్నారులకు యూనిఫాంల పంపిణీ

#### ప్రజలకు చేరువగా 13వ వార్డు సభ్యుడు హౌసీ కరణ్

**భిక్కనూరు జులై 04 (జనంసాక్షి) :** భిక్కనూరు మండల కేంద్రంలో ప్రజలకు చేరువగా ఉంటూ తమ వార్డులో అభివృద్ధికి కృషి చేస్తున్న 13వ వార్డ్ సభ్యులు సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు.ఈనేపథ్యంలో 13వ వార్డు సభ్యుడు హౌజి కరణ్ తన వార్డులోని జండాగలిలో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చిన్నారుల విద్యతో పాటు ఆరోగ్యం, పోషకాహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, అంగన్వాడి కేంద్రాలు పిల్లల సమగ్ర వికాసానికి కీలకంగా పనిచేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, హెల్పర్ బత్తుల రజిత పాల్గొన్నారు. చిన్నారులకు యూనిఫాంలు అందజేసిన వార్డ్ సభ్యుడు హౌజి కరణ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొంటుండటం అభినందనీయమని పేర్కొన్నారు.

### ఎస్‌ఐఆర్‌కు కరీంనగర్ కాంగ్రెస్ త్రిసభ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ

#### చైర్మన్‌గా డా. మేడిపల్లి సత్యం, సభ్యుడిగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

#### న్యాయ సహాయం కోసం న్యాయవాది పవన్ కుమార్





**కరీంనగర్ బ్యూరో, జులై 4 (జనంసాక్షి) :** సమగ్ర ఓటరు సవరణ (ఎస్‌ఐఆర్) కార్యక్రమంలో భాగంగా టిపిసిసి ఆదేశాల మేరకు ముగ్గురు సభ్యులతో కూడిన జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటు చేయడం అని డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం తెలిపారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా డా. మేడిపల్లి సత్యం ను, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలోని మండలాలు, పట్టణాలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల పట్ల అవగాహన కలిగిన జిల్లాస్థాయి నేతగా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డిని, ఈ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బిఎల్‌ఎ 2 లకు ఎదురయ్యే సాంకేతిక న్యాయపరమైన ఇబ్బందులు సమస్యల పై స్పందిస్తూ, వాటికి కోర్టు ద్వారా పరిష్కార మార్గాలు చూపే న్యాయ సలహా దారుగా సీనియర్ న్యాయవాది తునికి పవన్ కుమార్ లను నియమించడం జరుగుతుందని టీపీసీసీ ఆదేశం మేరకు డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లాలోని బూత్ లెవెల్ ఏజెంట్ 2 లు తమ మండల, నియోజకవర్గ స్థాయి ఈ ఆర్ ఓ లను సంప్రదించడం ద్వారా సక్రమమైన పద్ధతిలో ఓటరు సవరణ కార్యక్రమం కొనసాగే విధంగా నిజమైన ఓటర్లకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునేందుకు బాధ్యత వహించడంలో ఎదురయ్యే సమస్యలపై స్పందించడానికి పిసిసి నిర్ణయం తీసుకున్నట్లుగా మేడిపల్లి సత్యం వెల్లడించారు.

### కాంగ్రెస్ మండల అధ్యక్షుని సన్మానించిన కేకే మహేందర్ రెడ్డి



**ముస్తాబాద్, జులై 04 (జనంసాక్షి) :** ముస్తాబాద్ మండల కేంద్రంలోని నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గజ్జెల రాజు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేసేటువంటి బాధ్యత పార్టీ అధ్యక్షుడుపై ఉంటుంది. ప్రతి కార్యకర్తకు సమాచార అందించాలి. ప్రతి ఒక్కరిని గౌరవంగా కలుపుకొని పనిచేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి ఫలాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లి అవగాహన కల్పించే విధంగా ప్రయత్నం చేయాలి ప్రతి కార్యకర్తకు అవకాశం వస్తుంది. కార్యకర్తలు పార్టీ కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి పదవులు అవే వస్తాయి అన్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా లక్కీ డ్రాలు


## రూ.999తో భూమి సొంతం అవుతుందా?

**ఇలాంటి మోసపూరిత ప్రచారాలను అస్సలు నమ్మవద్దు**

**అక్రమ లక్కీ డ్రా నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు**

**లక్కీడ్రా బుక్కులు, సెల్‌ఫోన్ స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన సదాశివనగర్ ఎస్సై పుష్ప రాజ్**



**సదాశివనగర్ జులై4 (జనంసాక్షి) :** సదాశివనగర్ గ్రామానికి చెందిన సింగరాయపల్లి రమేష్ కు చెందిన సర్వే నెం.108/1/2లో ఉన్న 19 గుంటల పట్టా భూమిని లక్కీ డ్రా ద్వారా విక్రయిస్తానంటూ సోషల్ మీడియా మరియు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ, ఒక్కో వ్యక్తి నుంచి రూ.999 చొప్పున వసూలు చేసి రసీదులు జారీ చేస్తున్నాడనే విశ్వసనీయ సమాచారం సదాశివనగర్ పోలీసులకు అందింది. సమాచారం అందుకున్న వెంటనే సదాశివనగర్ ఎస్సై మరియు పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే లక్కీ డ్రా స్కీం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అనుమతులకు సంబంధించిన పత్రాలు చూపించాలని కోరగా, సంబంధిత వ్యక్తి తన వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని అంగీకరించాడు. దీంతో లక్కీ డ్రాకు సంబంధించిన 6 బుక్కులు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలను ఆకర్షించే పేర్లతో నిర్వహించే అనుమతి లేని లక్కీ డ్రాలు, పెట్టుబడి పథకాలు, బహుమతి స్కీములు మరియు ఇతర మోసపూరిత కార్యక్రమాలు పూర్తిగా చట్టవిరుద్ధమైనవని తెలిపారు. "రూ.999 కట్టి లక్షల విలువైన భూమి వస్తుంది", "చిన్న పెట్టుబడితో భారీ లాభాలు", "లక్కీ డ్రాలో ఖచ్చితంగా బహుమతి" వంటి ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఇలాంటి స్కీముల వెనుక మోసం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, డబ్బు చెల్లించే ముందు తప్పనిసరిగా సంబంధిత ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించుకోవాలని సూచించారు. అమాయక ప్రజలను లక్కీ డ్రాలు, స్కీములు లేదా ఇతర మోసపూరిత పథకాల పేరుతో మోసం చేసే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అలాగే, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిర్వహించే వారు మాత్రమే కాకుండా, తెలిసి వాటిలో భాగస్వామ్యం అయ్యే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో ఇలాంటి అక్రమ లక్కీ డ్రాలు, మోసపూరిత స్కీములు లేదా అనుమానాస్పద ఆర్థిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు





## బాధిత కుటుంబానికి 10 గొర్రెలు అందజేత

**ప్రజల విరాళాలు.. షబ్బీర్ అలీ ఆర్థిక సహకారంతో చేయూత**

**భిక్కనూరు, జూలై 04 (జనంసాక్షి) :** భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కందూరి సాయులు కుటుంబానికి ప్రజల సహకారంతో 10 గొర్రెలను అందజేశారు.ఇటీవల సాయులుకు చెందిన సుమారు 130 గొర్రెలు మృత్యువాత పడటంతో కుటుంబం తీవ్రఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈవిషయం తెలుసుకున్న పలువురు సామాజిక సేవకులు ఆన్‌లైన్ ద్వారా విరాళాల సేకరణ చేపట్టారు.ప్రజలు ఫోన్‌పే,గూగుల్ పే తదితర డిజిటల్ మాధ్యమాల ద్వారా అందించిన విరాళాలకు, మహమ్మద్ షబ్బీర్ అలీ అందించిన రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని జోడించి సమకూరిన నిధులతో 10 గొర్రెలను కొనుగోలు చేసి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజలు అందించిన ప్రతి రూపాయి బాధిత కుటుంబానికి ఆసరాగా మారిందని తెలిపారు. ఈసేవా కార్యక్రమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల ఐక్యత, దాతృత్వంతో ఒక కుటుంబానికి తిరిగి జీవనోపాధి కల్పించడం సంతోషకరమని పేర్కొన్నారు.

## జంగంపల్లి కేజీబీవీలో ఎంపీసీ గ్రూప్‌లో 7 సీట్లు ఖాళీ



**భిక్కనూరు, జులై 04 (జనంసాక్షి):** భిక్కనూరు మండలంలోని జంగంపల్లిలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో ఎంపీసీ గ్రూప్‌లో 7 సీట్లు ఖాళీగా ఉన్నాయని మండల విద్యాధికారి ఆర్.రాజా గంగారెడ్డి తెలిపారు. ఎంపీసీ ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ సంవత్సరం ప్రవేశం పొందేందుకు ఆసక్తి గల విద్యార్థినులు ఈనెల 6వ తేదీ (సోమవారం) జంగంపల్లి కేజీబీవీ ప్రత్యేక అధికారిని నేరుగా సంప్రదించి అడ్మిషన్ పొందాలని ఆయన సూచించారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి కోరారు.

## గడి పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



**కోరుట్ల, జులై 4 (జనంసాక్షి) :** కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఎస్ఆర్ఎస్‌పి క్యాంప్ గడి కల్లూరు రోడ్‌లో ఆర్‌బీఎస్‌కే (ఆర్‌బిఎస్‌కే) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, దంత సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి తదుపరి చికిత్స కోసం కోరుట్ల సివిల్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు తెలిపారు. వైద్య బృందానికి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారం అందించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు,అబ్దుల్ రహూఫ్, పూర్ణ చందర్, ధన లక్ష్మి, సుమలత, రాజ్ కుమార్, శ్రీనివాస్,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆభరణాల చోరీ కేసులను ఛేదించిన కామారెడ్డి పోలీసులు




**కామారెడ్డి ప్రతినిధి, జూలై 4 (జనంసాక్షి):** కామారెడ్డి పట్టణంలోని గంజి రోడ్డులో జరిగిన బంగారు ఆభరణాల చోరీ కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు. కుటుంబ సభ్యులకు పరిచయం ఉన్న వ్యక్తే చోరీకి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. పోలీసుల వివరాల ప్రకారం.. జూన్ 28 రాత్రి కొత్తూరి పద్మ ఇంట్లో బీరువాలో భద్రపరిచిన సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు (కమ్మలు, పుస్తెలు, గుండ్లు, పుస్తెల తాడు) చోరీకి గురయ్యాయి. వీటి విలువ సుమారు రూ.90 వేలు ఉంటుందని బాధితురాలు జూన్ 30న కామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా కామారెడ్డి హరిజనవాడకు చెందిన చింతకింద బాలమురళీకృష్ణ (30)ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. కుటుంబ పోషణకు వచ్చే ఆదాయం సరిపోక, త్వరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చోరీ చేసినట్లు నిందితుడు వెల్లడించాడు. ఫిర్యాదుదారు తనకు వరుసకు అత్త కావడంతో గతంలో ఇంటి తాళాలు తన వద్ద ఉండేవని, ఇంట్లో నగలు ఎక్కడ ఉంచుతారో తెలిసిన విషయాన్ని ఆసరాగా చేసుకుని ఇంట్లో ఎవరూ లేని సమయంలో బీరువాలోని బంగారు ఆభరణాలను అపహరించినట్లు తెలిపాడు. చోరీ చేసిన బంగారు కమ్మలను ఐఐఎఫ్ఎల్ రుణాల సంస్థలో, బంగారు గొలుసును కాప్రి గోల్డ్ రుణాల సంస్థలో తాకట్టు పెట్టి వచ్చిన నగదును వ్యక్తిగత ఖర్చులు, అప్పుల చెల్లింపులకు వినియోగించినట్లు ఒప్పుకున్నాడు. మూడు బంగారు పుస్తెలను తన టిఫిన్ సెంటర్‌లో దాచిపెట్టినట్లు వెల్లడించాడు. నిందితుడి ఒప్పుకోలు, చూపించిన ప్రదేశాల ఆధారంగా పోలీసులు ఐఐఎఫ్ఎల్‌లో తాకట్టు పెట్టిన బంగారు కమ్మలు, కాప్రి గోల్డ్‌లో తాకట్టు పెట్టిన బంగారు గొలుసు, టిఫిన్ సెంటర్‌లో దాచిన మూడు బంగారు పుస్తెలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తిని కేసు పంచనామా ప్రకారం జప్తు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## వైశ్య భవన్‌లో బంగారు ఆభరణాల చోరీ కేసు

**ఆటో డ్రైవర్ అరెస్ట్.. 12 గ్రాముల బంగారు ఆభరణాల రికవరీకి చర్యలు**

**శుభకార్యాల్లో విలువైన వస్తువుల భద్రతపై ప్రజలకు పోలీసుల హెచ్చరిక**

కామారెడ్డి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం పక్కన ఉన్న వైశ్య భవన్‌లో జరిగిన బంగారు ఆభరణాల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. జూన్ 29న ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య శుభకార్యానికి హాజరైన పెదపల్లికి చెందిన విద్యార్థిని వోలెల్ల నందిని తన బ్యాగును వైశ్య భవన్‌లోని ఒక గదిలో ఉంచింది. బ్యాగులో దుస్తులతో పాటు సుమారు 12 గ్రాముల బంగారు చెవి దిద్దులు, బంగారు గొలుసు ఉన్నాయి. అనంతరం బ్యాగును పరిశీలించగా జిప్ తెరిచి ఉండటంతో ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు గుర్తు తెలియని వ్యక్తులపై చోరీ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా విచారణ జరిపి డ్రైవర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ మొహమ్మద్ అఫ్సర్ అలీని నిందితుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో వైశ్య భవన్‌లో ఉంచిన బ్యాగులోని బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి లేదా అతని సూచనల మేరకు చోరీకి గురైన 12 గ్రాముల బంగారు చెవి దిద్దులు, బంగారు గొలుసు రికవరీకి చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న ఆస్తిని పంచనామా ప్రకారం జప్తు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా శుభకార్యాలకు హాజరయ్యే సమయంలో విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా గదుల్లో ఉంచవద్దని, బ్యాగులు, లగేజీలను తప్పనిసరిగా లాక్ చేసి భద్రపరచాలని, అపరిచితులపై అనవసర నమ్మకం పెట్టుకోవద్దని, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి ఆస్తి నేరాల నివారణకు సహకరించాలని ప్రజలను కోరారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

**జమ్మికుంట, జూలై 04 (జనంసాక్షి):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షత వహించగా, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ లు మాట్లాడుతూ రోశయ్య ప్రజా సేవలను, ఆయన రాజకీయ జీవితాన్ని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రోశయ్య జయంతిని అధికారికంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా రోశయ్య ప్రవేశపెట్టిన బడ్జెట్లు, ప్రజా సంక్షేమానికి




ఆయన చేసిన కృషి, ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన నిజాయితీ, నిరాడంబరత, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి, కౌన్సిలర్లు చందా రాజు, దిడ్డి కోమల, ఒగ్గు రమేష్, గుర్రం కావ్య, లక్ష్మణ్, కొలుగూరి సురేష్, పొనగంటి విష్ణు, యాట్ల సునీత అశోక్, మాచర్ల రాజు, కుతాడి తిరుపతి, మున్సిపల్ అధికారులు జేఏవో రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ (ఇన్‌చార్జ్) ఇల్లందుల రమేష్, దీపిక, టీపీబీవో, ఎం శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ ,వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 04: జనంసాక్షి**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో శనివారం నిజామాబాదు రెడ్ క్రాస్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాప్రముఖ వైద్యులు, ఆర్పీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకతను వివరించారు.. రక్తదానం మహాదానమని ఆరోగ్యవంతులందరూ మూడు నెలలకొకసారి రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం పట్ల కొన్నిఅపోహలున్నాయని వాటిని తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. లయన్స్ జిల్లా అదనపు కోశాధికారి పి.లక్ష్మినారాయణ, ఇందూర్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి.రాఘవేందర్, చింతల గంగాదాస్, కోశాధికారి అంకం రాజేందర్, ప్రోగ్రామ్ చైర్మెన్ దాసరి రఘువేందర్, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.రాజేష్, లయన్స్ క్లబ్ పూర్వాధ్యక్షులుఇరుమల శివలింగం, ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్, డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్, సంయుక్త కార్యదర్శిజైపాల్ కాలె తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో దేశద్రోహులకు వ్యతిరేకంగా పోరాడుదాం:బి. మల్లేష్

**బోధన్, జూలై 4 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద గల పార్టీ జెండా గద్దె వద్ద శనివారం దొడ్డి కొమురయ్య 80 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ, నాడు నైజాం పాలనలో దేశ్ ముఖ్ లు, దేశాయిలు, భూస్వాము ల క్రింద ఇక్కడి ప్రజలు వెట్టి చాకిరి చేసేవారని ఆ వెట్టిచాకిరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో గుత్పల సంఘం పెట్టి పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయని అయితే కడివెండి గ్రామంలో విసునూరు దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య నాయకత్వంలో ర్యాలవెళ్ళుతుండగా విసునూరు రామచంద్ర రెడ్డి గుండాలు కాల్పులు జరపగా దొడ్డి కొమురయ్య మృతి చెందాడని అదే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని ఆ సాయిధ పోరాటం ద్వారా 3000 గ్రామాలలో 10 లక్షల ఎకరాల దొరల, భూస్వాముల భూములు పేదలు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పుతో దేశ ద్రోహానికి పాల్పడుతున్నారని దానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్, బి.సాయిలు, గంగారాం, చాంద్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ మెరుపు దాడి

### 10 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 04: జనం సాక్షి**
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో శనివారం చీతా ఫోర్స్ బృందం చట్టవ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నూత్‌పల్లి గ్రామం సమీపంలోని ఓ గెస్ట్ హౌస్‌పై విశ్వసనీయ సమాచారంతో ఆకస్మిక దాడి నిర్వహించింది. ఈ దాడిలో గెస్ట్ హౌస్‌లో పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 58,490 నగదు, 10 సెల్‌ఫోన్లు, 5 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులు, స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు, వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ కు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పేకాట , జూదం , గుట్కా , మత్తు పదార్థాల విక్రయాలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలకు ఇటువంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీస్ శాఖకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.



## విద్యా రంగ సమస్యలు, ఉపాధ్యాయుల, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఎమ్మార్వోకు టీపియుఎస్ నాయకులు వినతి పత్రం

**ఇల్లంతకుంట జూన్ 04(జనంసాక్షి )**
విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పీఆర్‌సీ, డీఏ బకాయిలతో పాటు ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని పెండింగ్ బిల్లులను పూర్తిగా చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం నాయకులు ఇల్లంతకుంట ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు, ఉద్యోగుల అనేక సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పీఆర్‌సీ అమలు, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏల విడుదల, ఉపాధ్యాయుల బిల్లులు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను యుద్ధప్రాతిపదికన చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ వినతి పత్రం..

**జనం సాక్షి జూలై 4 గాంధారి**
గాంధారి మండలంలోని జువ్వడి గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 110 109 లో 2010 సంవత్సరంలో ఏర్పాటు చేసిన వెంచర్ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో దున్నిన వారిపై చట్టరీత్యా తీసుకోవాలని కోరుతూ ప్లాటు బాధితులు అందరు కలిసి శనివారం తహసిల్దార్ రేణుక చావన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్లాట్ బాధితులు మాట్లాడుతూ కూలీనాలీ పని చేసుకుని అప్పులు చేసి ప్లాట్లు కొన్న తరుణంలో హద్దురాలు ఉండగా వాటిని కూడా లెక్కచేయకుండా ఇష్టానుసారంగా కబ్జాకు పాల్పడి దున్నిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్లాట్ బాధితులు పాల్గొన్నారు.



## తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి



**సిరిసిల్ల టౌన్ జూలై 4 (జనం సాక్షి)**
భూమి బుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో కామ్రేడ్ దొడ్డి కొమురయ్య అసువులు బాసారని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య కు సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ నిజాం నవాబు రజాకారుల పాలనలో తెలంగాణ ప్రాంతంలో దొరల భూస్వాముల కు వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సోమ నాగరాజు, ఎలగందుల రాజు, కొంక విజయ్, కాడ రమేష్, సదానందము తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయం ఎదుట అంబం (వై) గ్రామస్తుల నిరసన

బోధన్, జూలై 4 ( జనంసాక్షి ) :
కల్లులో మద్యంను కలుపుకొని సేవించి మృతి చెందిన ఎడపల్లి మండలం అంబం వై గ్రామానికి చెందిన విఠల్ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే మృతుడు కల్తీ కల్లు సేవించి మృతి చెందాడనే ఆరోపణతో గ్రామస్తులు ఎడపల్లి మండల మాజీ ఎంపీపీ కొండేంగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోధన్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ మాట్లాడుతూ, నర్సాపూర్ గేటు వద్ద ఏర్పాటుచేసిన కల్లు కేంద్రాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. కల్లు శాంపిల్లను సైతం తీసుకోవడం జరిగిందని అయితే పోలీసులు ఈ కేసును విచారిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.



# రూపాయి అవినీతి లేని నాయకుడు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

- ఉప ఎన్నికలకు సిద్ధమంటూ కాంగ్రెస్ కు సవాల్
- కౌన్సిలర్ గా గెలువని వారు మాట్లాడటం విడ్డూరం
- ఎమ్మెల్యే పై అబద్ధపు విమర్శలు మానుకోవాలి



**ఆర్మూర్,జూలై 4(జనంసాక్షి):** ఎమ్మెల్యే గా ఉండి రూపాయి అవినీతి లేని నాయకుడు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అంటూ బిజెపి నాయకులు వ్యాఖ్యానించారు. ఆర్మూర్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూతల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి పోల్కం వేణు,జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు యామాద్రి భాస్కర్,జిల్లా మాజీ అధికార ప్రతినిధి జెస్సు అనిల్,బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు,కౌన్సిలర్ అన్నారపు రాజు మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలకు బిజెపి సిద్ధమని,ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పోటీకి సిద్ధమా అంటూ బిజెపి నాయకులు సవాల్ విసిరారు.దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అధికార లైసెన్సులు కలిగి ఎమ్మెల్యే వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారన్నారు.లేనిపోని మాటలతో ఆర్మూర్ ప్రజలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తే ఆర్మూర్ లో తిరగనివ్వమని హెచ్చరించారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి 13 కోట్ల రిలీఫ్ ఫండ్ నియోజకవర్గ ప్రజలకు పంచి అండగా నిలిచారన్నారు. గల్ఫ్ కార్మికుల కోసం అసెంబ్లీలో గర్జించి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఈరవత్రి అనిల్,మారా చంద్రమోహన్ రెడ్డి ఏబి చిన్నాలు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదని హెచ్చరించారు. ఈరవత్రి అనిల్ ఖబర్దార్ అంటూ ఆర్మూర్ ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమంటూ బిజెపి నాయకులు విరుచుకుపడ్డారు.మర చంద్రమోహన్ రెడ్డి ,ఏబీ చిన్నాలు పదవుల కోసం పాకులాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో కనీసం కౌన్సిలర్ గా కూడా గెలవని ఏబీ చిన్న మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.ఏబి చిన్న స్థాయి ఏంటో తన ఓటమితో ఆర్మూర్ ప్రజలకు తెలిసిందన్నారు. అంకాపూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యేగా పైడి రాకేష్ రెడ్డి ఉండి గెలవాలని ఆశీర్వదించారన్నారు .కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని,ఎర్రగడ్డ ఆస్పత్రిలో చికిత్స చేసుకొని సరి చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే పై అబద్ధపు విమర్శలు మానుకొని ఆర్మూర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రావణ్ గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ విద్యార్థులకు జాబ్ మేళా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 04 జనం సాక్షి ఇంటర్మీడియట్ వొకేషనల్ గ్రూపుల్లో పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 7వ తేదీన సికింద్రాబాద్ లోని కస్తూరిబా జూనియర్ కళాశాలలో అప్రెంటిషిప్, జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. 2023,2024, 2025, 2026 సంవత్సరాలలో పాస్ అయిన వొకేషనల్ అన్ని గ్రూప్ ల విద్యార్థినీ, విద్యార్థులు ఈ జాబ్ మేళా లో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. సికింద్రాబాద్ లోని మారేడుపల్లి లో గల కస్తూర్బా జూనియర్ కళాశాలలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, ఉదయం వొకేషనల్ పారా మెడికల్ గ్రూప్ ల వారికి, మధ్యాహ్నం నాన్ పారా మెడికల్ గ్రూప్ ల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు.ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. జాబ్ మేళా లో పాల్గొనే వారు వారి ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో పాటు, జీరాక్స్ కాపీలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోల తో హాజరు కావాలని తెలిపారు. అప్రెంటిషిప్ విద్యార్థులకు 9,600 రూపాయలు స్టైఫండ్ ఇస్తారని అలాగే అప్రెంటిషిప్ పూర్తయిన తరవాత సర్టిఫికెట్ ఇస్తారని తెలిపారు. నేరుగా ఉద్యోగావకాశాలు కూడా ఈ జాబ్ మేళా లో కల్పిస్తారని తెలిపారు.

### ఆహార పరిశుభ్రత విషయంలో

# అప్రమత్తంగా ఉండాలి

## నిజామాబాద్ జిల్లాలో ఆహార భద్రతా అధికారుల ఆకస్మిక తనిఖీలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 04: జనం సాక్షి**

వ్యాపారులు ఆహార పరిశుభ్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని,నిజామాబాద్ జిల్లా ఆహార భద్రతా శాఖ అధికారులు గత 2 రోజులుగా వివిధ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో గుర్తించిన ప్రధాన లోపాలు అసంతృప్తికర పరిశుభ్రత వంటశాలలు, పాత్రలు అపరిశుభ్రంగా ఉండడం,నిషేధిత సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడకం,కృత్రిమ రంగు వేసిన మాంసం× అమ్మకానికి ఉంచడం,ఫ్రిజ్‌లో ఆహారాన్ని సరైన పద్ధతిలో నిల్వ చేయకపోవడం ,కలుషితమైన ఆహారాన్ని వెంటనే ధ్వంసం చేయించడం జరిగింది.మూతలు లేని పాత్రల్లో ఆహారాన్ని బహిరంగంగా ఉంచడం తదితర లోపాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం నిర్వాహకులకుఅధికారులు హెచ్చరికలు జారీ చేశారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఆహార వ్యాపారులు ఆహార పరిశుభ్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యం కారణంగా ఆహారం కలుషితమై ప్రజారోగ్యానికి హాని కలిగే అవకాశం ఉందన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన బిజినెస్ నిర్వాహకులకు తగు చర్యలు తప్పవని,ఈూాంఎ చట్టం 2006 సెక్షన్ 32 ప్రకారం ఎఎజూతీనీలవఎవనిబి ఔనీబితిఇవలు జారీ చేయబడతాయని,14 రోజుల్లో లోపాలను సరిచేయని వారిపై కఠినంగా జరిమానాలు విధించి, లైసెన్స్ రద్దు చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.ఈూాంఎ లైసెన్స్ లేని మరియు అపరిశుభ్రంగా ఉన్న దుకాణాల నుండి ఆహారాన్ని కొనుగోలు చేయవద్దని ప్రజలకు ఆహార భద్రతా శాఖ విజ్ఞప్తి చేశారు.


# ఖరీఫ్ సాగుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 04: జనంసాక్షి**

రాష్ట్ర రైతాంగం ఖరీఫ్ సీజన్ లో పంటల సాగు చేపట్టేందుకు వీలుగా ప్రభుత్వ పరంగా పూర్తి స్థాయిలో తోడ్పాటు అందించేలా అధికార యంత్రంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, ప్రజారోగ్యం, పంటల మార్పిడి, ఫార్మర్ రిజిస్ట్రీ, త్రాగునీరు, ఇరిగేషన్, విద్య, వాతావరణ మార్పులు, ఉద్యానవనం, సూక్ష్మ సాగునీరు, ఆయిల్ పామ్ విస్తరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలో వానాకాలం-2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు రైతులను సమన్వయం చేసుకుంటూ సన్నద్ధం కావాలని తెలిపారు. రాష్ట్రంలో 138.49 లక్షల ఎకరాలలో సాగు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, రైతులకు అవసరమైన మేరకు 99.13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే 510.93 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకుని 68 మందిని అరెస్టు చేసి, 34 క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. జూలై నెలకు అవసరమైన ఎరువులను ముందస్తుగా నిల్వ ఉంచాలని, యూరియా అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయాలు, నిల్వలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నానో యూరియా వినియోగాన్ని కూడా విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు.రైతు రిజిస్ట్రీ కార్యక్రమంలో రాష్ట్రం దేశంలో ముందంజలో ఉందని, అర్హత కలిగిన ప్రతి రైతు నమోదు చేసుకునేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యతనిస్తూ వరితో పాటు పప్పుధాన్యాలు, నూనె గింజలు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఉద్యాన పంటల అభివృద్ధి, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుల అమలులో జిల్లాల వారీగా పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలోని 33 జిల్లాలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, జిల్లా, డివిజన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో జ్వరాలపై ప్రత్యేక నిఘా చేపట్టి, ప్రతిరోజూ నివేదికలు పంపాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమం నిర్వహిస్తూ దోమల నివారణ చర్యలు, లార్వా నిర్మూలన, ఫాగింగ్, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో శుభ్రత కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, పాఠశాలలు, వసతి గృహాలు, నిర్మాణ ప్రదేశాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు చేపట్టాలని, గత ఏడాదితో పోలిస్తే డెంగీ, చికన్‌గున్యా, మలేరియా కేసులు గణనీయంగా తగ్గినప్పటికీ, టైఫాయిడ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.

గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రులలో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర చికిత్స సౌకర్యాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజారోగ్య పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్య, ఐసీడీఎస్, గిరిజన సంక్షేమ, రెవెన్యూ శాఖలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, త్రాగునీటి నాణ్యత, పాఠశాలలు, వసతి గృహాల పరిశుభ్రత, ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని ఆదేశించారు.పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఆహార తయారీ నుంచి పంపిణీ వరకు పరిశుభ్రత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు.విద్యార్థుల హాజరుకు అనుగుణంగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఆధారంగా ఆహార అవసరాలను అంచనా వేసి వ్యర్థాలను నివారించాలని తెలిపారు. ఆహార నాణ్యత, పంపిణీ, పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌ను సమర్థంగా వినియోగించాలని, జిల్లా కలెక్టర్లు పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వానాకాలంలో రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వానకాలం వ్యవసాయ సాగుకు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగులో అవసరమైన మెలకువలు అందించడం జరుగుతుందని, రైతు నమోదు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, ఎస్సారెస్పీ, నిజాంసాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలను నిర్మిద్దాం : పి. రామకృష్ణ

**సిరికొండ, జూలై 4 (జనం సాక్షి):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమాలు, పోరాటాలు నిర్మించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ పిలుపునిచ్చారు.




సిరికొండ మండలంలోని గాడ్కోల్ గ్రామంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

అనంతరం జరిగిన సభలో పి. రామకృష్ణ మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ముందుండి పోరాడిన వీరయోధుడని అన్నారు. ఈ పోరాటంలో వేలాది మంది అమరులయ్యారని, వేల గ్రామాలు విముక్తి పొందాయని, లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టు ఉద్యమానిదని పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య అమరత్వం అనంతరం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మరింత ఉధృతమైందని తెలిపారు. భూమి కోసం ప్రజలను సంఘటితం చేసి చైతన్యవంతులను చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదేనని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని కొందరు మతవాద శక్తులు వక్రీకరించి మత ఘర్షణలుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నాయని, అలాంటి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించడం అంటే ప్రజా సమస్యలపై బలమైన ఉద్యమాలు చేపట్టడమేనని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, ఎం. సాయరెడ్డి, బి. బాబన్న, బి. కిశోర్, ఎం. అనీష్, మండల నాయకులు ఎస్. కిశోర్, జి. బాల్‌రెడ్డి, జి. ఎర్రన్న, ఓ. ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరులో సహకార వారోత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరణ

**భిక్కనూరు జూలై 04 (జనం సాక్షి):** అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా భిక్కనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం సహకార జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగల భూమయ్య సహకార జెండాను ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఎంతో కీలకమని, సహకార స్ఫూర్తితో రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు వెంకట్ గౌడ్,మహిపాల్ రెడ్డి, ఉప్పరి సాయిలు, ఎండి సాజిద్,సీఈఓ రాజు,సహకార సిబ్బంది బాసం స్వామి, పసుల రవి కిరణ్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సహకార ఉద్యమ ప్రాముఖ్యతను చాటిచెప్పారు.



# జూలై 7, న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్, జెండాను ఎగురవేయాలి

**○ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ**

**○గో టు విలేజ్ "?40, డేస్ కార్యక్రమంలో భాగంగా కథలాపూర్ మండల కేంద్రంలో**

**○ఎమ్మార్పీఎస్, ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**

**కథలాపూర్ జూలై 4( జనం సాక్షి)** జగిత్యాల జిల్లాలోని కథలపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షులు మారంపెల్లి వినోద్ మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు తరి పృథ్వీరాజ్ మాదిగ ల అధ్యక్షతన "గో టు విలేజ్" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రం లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగాఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా అధికార ప్రతినిధి, కాశవతుల లక్ష్మీరాజం, లు హాజరైనారు. అనంతరం ఈ సందర్భంగా చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, కాశవతుల లక్ష్మీరాజం, లు మాట్లాడుతూ,ఎమ్మార్పీఎస్, వ్యవస్థాపక అధ్యక్షులు "పద్మ శ్రీ" మందకృష్ణ మాదిగ" ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "గో టు విలేజ్" 40, డేస్" కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్, ను మండలంలోని ప్రతి గ్రామంలో, గ్రామస్థాయిలో బలో బేతం చేయడానికి కోసం ప్రతి ఒక్క మాదిగ బిడ్డ కృషి చేయాలని, అన్నారు. అలాగే మాదిగల ఆత్మగౌరవం కోసం ప్రతి గ్రామంలో వచ్చేనెల జూలై, 7, న ఎమ్మార్పీఎస్, "జెండాను" ఎగరవేయాలని మాదిగ సంఘ నాయకులను చెట్టుపెల్లి లక్ష్మణ్, కాశవతుల లక్ష్మీరాజం లు కోరారు. మాదిగల హక్కులు, అభ్యున్నతి కోసం ఉద్యమ స్ఫూర్తి తో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా త్వరలో జరగనున్న ఎమ్మార్పీఎస్, ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలోని అన్ని మండలాల్లో మరియు గ్రామాల్లో, మండలంలోని ప్రతి మాదిగ సంఘ భవనంలో ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో కథలాపూర్ మండల అధ్యక్షులు మారంపల్లి వినోద్, తరి పృథ్వీరాజు, దూడ మహేష్, చిట్యాల గంగాధర్, ఎమ్మార్పీఎస్, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, వేల్పుల సాయబు, రాకేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**కమ్మర్పల్లి జులై 04(జనంసాక్షి)** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున రైతు భరోసా 5 ఎకరాలకు నిధులు విడుదల చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభి షేకం చేశారు.మరియు బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,మాజీ మండల అధ్యక్షులు సుంకేట రవి, కిషన్ కేత్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగల ప్రవీణ్ మాజీ జిల్లా నాయకులు తక్కురి దేవేందర్,హాసకొత్తూరు సర్పంచ్ నలిమేల గంగారెడ్డి,కుంట ఆనంద్, రిత్విక్,గణేష్,రవీందర్,భూమేష్, శైలెందేర్,బుచ్చి మల్లయ్య, శేఖర్, రాజేందర్,దేవేందర్, నరేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పరిశీలించిన అధికారులు

**పెద్ద కొడప్గల్ జూలై 04 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను శనివారం ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, హౌసింగ్ ఏఈ జ్యోతి పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. తదనంతరం ఐఎచ్ఎచ్ఎల్ సర్వే, కంపోస్ట్ షెడ్ లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివాజీ, తదితరులు ఉన్నారు.



# ముత్యాలమ్మ, ఉరడమ్మల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా ముగింపు

**మూడు రోజులుగా అత్యంత వైభవంగా జరిగిన మహోత్సవాలు**

**కామారెడ్డి ప్రతినిధిజులై 4( జనంసాక్షి)** బీబీపేట మండలంలోని జనగామ గ్రామంలో రాజగోని శేఖర్ గౌడ్ , ముత్యాలమ్మ ఊరడమ్మ, గుడులు శిథిలావస్థకు చేరడంతో వాటిని నూతనంగా నిర్మించి గుండేటి మహేష్ భగ్గవ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ, ఊరడమ్మ ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి శనివారం వైభవంగా ముగిశాయి. జూలై 2న గణపతి పూజ, గోపూజ, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, నవగ్రహ వాస్తు సర్వతోభద్ర మండల పూజలు, రక్షాబంధనం, జలాధివాసం, బలిహరణం తదితర కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. జూలై 3న సుప్రభాత సేవ, గణపతి పూజ, అవాహిత దేవతల పూజలు, వివిధ హోమాలు, యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ఠాపన, నేత్రోన్మీలనం, దిక్కు కుంభాభిషేకం, మహానైవేద్యం, పండిత సత్కారం, మహా ఆశీర్వచనం, తీర్థప్రసాదాల పంపిణీ, సాయంత్రం శ్రీ ముత్యాలమ్మ, ఊరడమ్మ తల్లుల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.శనివారం ఉదయం సుప్రభాత సేవ అనంతరం మహా పూర్ణాహుతి, మహాకుంభాభిషేకం, మహా అభిషేకం, మహా నైవేద్యం, తీర్థప్రసాదాల పంపిణీ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

ఈ మహోత్సవాల్లో గ్రామ ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.





# లైబ్రరీ కోసం రూమ్ పరిశీలించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్

**రుద్రంగి, జూలై 4 ( జనంసాక్షి ) :**



రుద్రంగి మండలం బడితండా గ్రామ పంచాయతీ. ( మానాలా )లో నూతన గ్రంథాలయ శాఖ మంజూరైన సందర్భంగా శనివారం రూమ్ కోసం జిల్లా గ్రంధాలయ చైర్మన్, కార్యదర్శులు పరిశీలించారు. గ్రామంలో నూతనంగా లైబ్రరీ ఏర్పాటు చేయుటకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, జిల్లా గ్రంధాలయ కార్యదర్శి శంకరయ్య, కొత్తగా మంజూరైన లైబ్రరీ శాఖను సందర్శించారు. ఈ సందర్భంగా లైబ్రరీ చైర్మన్ లైబ్రరీ ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు మరియు గ్రామస్తులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ లైబ్రరీ మంజూరుకు కృషి చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా లక్ష్మణ్ నాయక్, ( ఏడీఈ రిటైర్డ్ )?గ్రామ సర్పంచ్ రాందాస్, ఉప సర్పంచ్ సరోజ వినోద్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మదన్ నాయక్, వైస్ చైర్మన్ ప్రకాష్, రాజు నాయక్, సంతోష్ నాయక్, తిరుపతి, డాక్టర్ రవి?వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు కావడం పట్ల యువత, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని స్పష్టం చేశారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి ఘనంగా నిర్వహణ

**కామారెడ్డి ప్రతినిధి జులై 4 (జనంసాక్షి)**



దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శనివారం కామారెడ్డి ఐడీఓసీ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. వై. గిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన తొలి అమరవీరుడని అన్నారు. భూమి కోసం, పీడిత ప్రజల హక్కుల సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, జిల్లా అధ్యక్షులు భూమన్న, శ్రీనివాస్, చింతల శంకర్, జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, బహుజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు

**○తలసేమియా వ్యాధి చిన్నారులను కాపాడుదాం**

**○రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**

**కామరెడ్డి ప్రతినిధి జులై 4 (జనంసాక్షి)**



కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామ యువకులు 40 మంది రక్తదానం చేయడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని లేవని మానవత్వంతో రక్తదానానికి ముందుకు రావాలి అన్నారు. తల సేమియా వ్యాధి అవగాహనకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది గ్రామంలో మొట్టమొదటిసారిగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డికి,దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్,ప్రోగ్రాం అధికారి డాక్టర్ అంజయ్య గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,యువజన సంఘాలకు రెడ్ క్రాస్ తరపున అభినందనలు తెలియజేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు తమను సంప్రదిస్తే వారికి కావాల్సిన రక్తాన్ని అందజేస్తామని తెలియజేశారు. డాక్టర్ నారాయణ,డాక్టర్ హరిత, డాక్టర్ సరిత,డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ నాగరాజు,డాక్టర్ మోహన్ బాబు,డాక్టర్ సబిత,డాక్టర్ సంతోష్ గౌడ్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు

# వెంటనే పరిష్కరించాలి

**ముత్తారం తపఎస్ మండల అధ్యక్షుడు ముదుగంటి సతీష్ రెడ్డి**

**ముత్తారం,జులై 04(జనంసాక్షి):**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం (తపఎస్) మండల అధ్యక్షుడు ముదుగంటి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర తపఎస్ అధ్యక్షుడి ఆదేశాల మేరకు శనివారం ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లో ఖాళీగా ఉన్నా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి" అని కోరారు. దానితోపాటు వివిధ పాఠశాలలో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం,కొన్ని చోట్ల కాంపౌండ్ వాల్ లేక విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడింది. ప్రభుత్వం విడుదల చేసి నిధులతో పనులు త్వరగా పూర్తి చేయాలి" అని వినతిపత్రంలో పేర్కొన్నారు. పాఠశాలలో ఆన్లైన్ పని భారం తగ్గించాలని "హాజరు, మధ్యాహ్న భోజనం, స్టాక్ రిజిస్టర్లు అన్నీ ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. బోధనకు సమయం లేకుండా పోతోంది. దీనికోసం ప్రతి స్కూల్కు ఒక కంప్యూటర్ ఆపరేటర్ను నియమించాలి" అని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ దీర్ఘకాలిక సమస్యలైన పిఆర్సి, పెండింగ్ డి ఏ లను ఈ -కుబేర్ లో పేరుకుపోతున్న బిల్లుల చేయాలని పదవి విరమణ పొందిన ప్రతి ఉపాధ్యాయుడికి పెండింగ్ బిల్లు మంజూరు చేసి కేజీబివి, మోడల్, గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు చేర్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి" అని సూచించారు. వినతిపత్రం స్వీకరించిన ఎమ్మార్వో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు,ప్రభుత్వం పాఠశాల మౌలిక సదుపాయాల కోసం నిధుల కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంధం రమేష్, జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాపెల్లి రాజేశ్వర్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్, మండల గౌరవ అధ్యక్షుడు నరసింహారెడ్డి, మండల కోశాధికారి రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు బాలరాజు, విజయ్ కుమార్, కమలాకర్, సంపత్,సమ్మయ్య,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బురదమయంగా మారిన సీసీ రోడ్డు..

## పట్టించుకోని అధికారులు : ప్రజల అవస్థలు..

**ముత్తారం, జులై 04 (జనంసాక్షి)**

పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్డుపైన మట్టిని పోసి తీయడం మర్చిపోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షానికి బురదమయంగా మారి ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్షల రూపాయలతో గ్రామంలో వేసిన సీసీ రోడ్డు పైన పోసిన మట్టి పైన వర్షం పడగానే రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో మొత్తం బురదగా మారింది. వాహనాలు వెళ్లినప్పుడు గుంతలు ఏర్పడ్డాయి. పిల్లలు, వృద్ధులు కింద పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఉంటారు. రోడ్డుపైన నిలిచిన మురుగు నీటి నుంచి దుర్వాసన వచ్చి దోమలు పెరిగిపోయి మలేరియా,డెంగ్యూ వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు గుండానే విద్యార్థులకు ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని అంటున్నారు. స్థానిక అధికారులకు చెప్పిన కూడా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు



## సెయింట్ జార్జ్ - సిబిఎస్ఇ విద్యార్థులకు ఎన్.సి.సి 'ఏ' సర్టిఫికెట్ల ప్రదానం

### సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, జూలై 4 (జనంసాక్షి) :** కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల లో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 2024 సంవత్సరంలో ఎన్.సి.సి 'ఏ' సర్టిఫికెట్ కోర్సులో చేరి, 2024 - 2025, 2025-2026 విద్యా సంవత్సరాల్లో 8వ 9వ తరగతులలో రెండేళ్ల పాటు క్రమశిక్షణతో శిక్షణ పొందారు. అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ నెలలో నిర్వహించిన ఎన్సీసీ 'ఏ' సర్టిఫికెట్ పరీక్షల్లో విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా శనివారం రోజున నిర్వహించిన సర్టిఫికెట్ ప్రదానోత్సవంలో పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఎన్సీసీ 'ఏ' సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ,



క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి భావనలను పెంపొందించడంలో ఎన్.సి.సి కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులకు రెండేళ్ల పాటు శిక్షణ అందించి విజయవంతంగా సర్టిఫికెట్ సాధించేలా మార్గనిర్దేశం చేసిన ఎన్.సి.సి కేర్ టేకర్ దివ్య, రాజు ని ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సర్టిఫికెట్ పొందిన విద్యార్థులను అభినందించారు.

## పెద్దపల్లి జోన్‌లో పోలీస్ స్టేషన్ల పరిధిలో మార్పులు..

- ❍ పరిపాలన సౌలభ్యం, ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం..
- ❍ ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్..
- ❍ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా..

**గోదావరిఖని,జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో గోదావరిఖని వన్‌టౌన్, రామగుండం, బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మార్పు లు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అధికారిక గెజిట్ ఉత్తర్వులు జారీ చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.పరిపాలనలో సౌలభ్యం కల్పించడం, ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, శాంతిభద్రతల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

**మార్పులు ఇవే..**
ప్రస్తుతం గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జనగామ గ్రామం, సమ్మక్క?సారలమ్మ గద్దెలు, గోదావరి వంతెన, గంగానగర్ ప్రాంతాలను గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చారు.ప్రస్తుతం పెద్దపల్లి సర్కిల్ పరిధిలో ఉన్న బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం సర్కిల్ పరిధిలోకి మార్చి, గోదావరిఖని ఉపవిభాగం (సబ్‌డివిజన్) పరిధిలో చేర్చారు.ప్రస్తుతం అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లింగాపూర్, కుందన్‌పల్లి గ్రామాలను రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేర్చారు.ఈ మార్పుల ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన, సులభమైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణను మరింత పటిష్ఠంగా అమలు చేయడం సాధ్యమవుతుందని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.

## మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

- ❍ సిబ్బంది సేఫ్టీ పాటిస్తూ పనులు చేయాలి
- ❍ ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి

**ఎడపల్లి, జూలై 4 ( జనంసాక్షి ) :**
వినియోదారులకు మెరుగైన విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా పనిచేయడంతో పాటు సిబ్బంది సేఫ్టీనీ పాటిస్తూ పనులు చేయాలని ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగన విద్యుత్తును అందించడంలో భాగంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరుతో పాటు ప్రజలకు ఏ మేరకు విద్యుత్ సేవలను అందించాలో అనే అంశాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అయితే గతంలో కంటే ప్రస్తుతం విద్యుత్ సరఫరాలో చిన్న అంతరాయం కూడా ఏర్పడడం లేదని అందుకు విద్యుత్ సిబ్బంది పనితీరుతోనే సాధ్యపడిందన్నారు. గ్రామాలలోని ఇండ్లకు, వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించి విద్యుత్ అందించడంలో ఇంకా మెరుగైన మెలకువలతో విద్యుత్ ను అందించడంలో భాగంగా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు, యంత్రాల అవసరాలు, విద్యుత్ తీగలు వంటి కొరతను విద్యుత్ సిబ్బందితో కలిసి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే విద్యుత్ అధికారులు సిబ్బంది సైతం సురక్షితంగా విధులు నిర్వహించే విధంగా ఉండాలన్నారు. అందుకు విద్యుత్ నియమాలను పాటిస్తూ సిబ్బంది కోఆర్డినేషన్ తో విద్యుత్ పనులు చేయాలని స్పష్టం చేశారు. సిబ్బంది ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అయితే తమ పరిధిలో ఎలాంటి దురదృష్ట సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులదైననే ఆయన అన్నారు. సేఫ్టీ విషయంలో ఎలాంటి రాజీ లేకుండా విద్యుత్ పనులు చేసి సంస్థకు మంచి పేరు తేవాలని సిఎండి వరుణ్ రెడ్డి కోరారు. అనంతరం ఎడపల్లి సబ్ స్టేషన్ ను పరిశీలించి విద్యుత్ సరఫరా తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ పీవీ రాజేశ్వర్ రావు, బోధన్ డీఈ, మొహమ్మద్ ముక్యార్, డిఈ /ఎంఆర్ టి, కన్స్ట్రక్షన్ డి వెంకటరమణ, డి ఈ / టెక్నికల్ పెషి / వరంగల్ భాస్కర్,, ఎడపల్లి ఏడిఈ ప్రభాకర్, ఎడిఈ, కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్, ఎడపల్లి ఏఈ ఎడ్ల కిషోర్ రెడ్డి, బోధన్ టౌన్ ఏఈ నాయిని కృష్ణ, రూరల్ ఏఈ మారుతి, ఎస్ఎల్ ఐ బి శంకర్, డీసీ రాజు, లింగం, లైన్ మెన్లు పవన్, సాయిబాబా, బాలరాజు, సిరాజుద్దీన్, వినయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## బోధన్ లో హోటళ్లు, బేకరీలపై మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఆకస్మిక తనిఖీలు

**బోధన్, జూలై 4 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని పలు హోటళ్లు, బేకరీల్లో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరిశుభ్రత నిబంధనలు పాటించని గాయత్రి టిఫిన్ సెంటర్, అరోమా హోటల్, గణేష్ ఇడ్లీ సెంటర్, ఏషియన్ బేకరీలకు 500 రూపాయలు చొప్పున జరిమాన విధించారు. అలాగే బావర్చి హోటల్ యాజమాన్యంకు వేయి రూపాయలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ మాట్లాడుతూ, పట్టణంలోని హోటళ్లు మరియు బేకరీ యజమానులు ఎట్టి పరిస్థితుల్లో పరిశుభ్రతను పాటించాలని స్పష్టం చేశారు. ప్రస్తుత వానాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రతి హోటల్, బేకరీ యజమానులు ఎంతో హైజీనిక్ గా తమ వ్యాపారాలను కొనసాగించాలని అపరిశుభ్రత, నాణ్యతలేని ఆహార పదార్థాలను వినియోగిస్తే మాత్రం శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పరిశుభ్ర బోధన్ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ కోరారు. ఆయన వెంట ఇంచార్జ్ ఎస్సై గణేష్, దత్త రావు తదితరులు పాల్గొన్నారు.



## పోచారంలో భూముల రీ-సర్వే అవగాహన సదస్సు

**ఎడపల్లి, జూలై 4 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో శనివారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూ భారతి ? తెలంగాణ భూముల రీ-సర్వే కార్యక్రమంపై గ్రామ సభ అవగాహన సదస్సును ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు భూముల రీ-సర్వే యొక్క ముఖ్య ఉద్దేశాలు, భూ రికార్డుల ఖచ్చితత్వం, రైతులకు కలిగే ప్రయోజనాలు, సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం మరియు ప్రభుత్వ మార్గదర్శకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు తమ భూ వివరాలను సరిచూసుకొని రీ-సర్వే కార్యక్రమానికి సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి, పోచారం గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్, ఉప సర్పంచ్ జక్కు రజిత, వార్డు మెంబర్లు వాయు కుమార్, డి కుమార్, ఆత్మ డైరెక్టర్ కోల విజయ్ చందర్, నీరడి రవికుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బాజన్నోళ్ల గంగారం, కోశాధికారి లక్ష్మీనారాయణ, జక్కు చిట్టిబాబు, గోవింద్ రెడ్డి, కొమురయ్య, కట్ట సుధాకర్, రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక లక్ష్మీనగర్ షాపింగ్ ఏరియాలో జరిగిన అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబానికి 15 లక్షలు నష్టపరిహారం ఇప్పించాలని.లక్ష్మీనగర్ షాప్ లకు ఇన్స్యూరెన్స్ చేయాలని, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో మాట ఇచ్చిన విధంగా షాప్స్ ప్రక్కన వేసిన కరెంట్ పోల్స్ ను తీసివేయాలని మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు.అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా కొబ్బరికాయలు అండ్ పూజా సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయ్యింది. వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పడం తో పాటు 15 లక్షల నష్ట పరిహారం ఈ ప్రభుత్వం ద్వారా స్థానిక ఎం ఎల్ ఏ రాజ్ తాకూర్ మక్కాన్ సింగ్ ఇప్పించాలని డిమాండ్ చేశారు.లక్ష్మీనగర్ లోని ప్రతి షాప్ కి ఇన్స్యూరెన్స్ చేయాలని కోరారు మున్సిపల్ ఎన్నికల సమయం లో హామీ ఇచ్చిన విధంగా ఇండ్ల ప్రక్కన వేసిన కరెంట్ స్తంభాలను తొలగించాలని ఏంఎల్ఏ మక్కాన్ సింగ్ ని కోరారు.ఈ కార్యక్రమంలో నడిపెల్లి మురళీధర్ రావు, నారాయణ దాసు మారుతి, కిరణ్ జి, కోడి రామకృష్ణ ఉన్నారు.

## బడి తండా గ్రామం లో లైబ్రరీ మంజూరు హర్షం వ్యక్తం చేసిన ప్రజలు



**రుద్రంగి జూలై 4 (జనంసాక్షి)**
బడితండా గ్రామంలో నూతనంగా లైబ్రరీ ఏర్పాటు చేయుటకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మరియు జిల్లా గ్రంథాలయా సెక్రెటరీ శ్రీ శంకరయ్య,కొత్తగా మంజూరైన లైబ్రరీ శాఖను సందర్శించారు. ఈ సందర్భంగా లైబ్రరీ చైర్మన్ లైబ్రరీ ఏర్పాటుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించినారు.అధికారులకు మరియు గ్రామస్తులకు పలు కీలక సూచనలు చేశారు.ఇట్టి లైబ్రరీ మంజూరికి కృషి చేసి ఇప్పించిన ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మరియు మానాల మోహన్ రెడ్డి రాష్ట్ర కోఆపరేటివ్ చైర్మన్ సహకారంతో లైబ్రరీ మంజూరు అయినది వారికి గ్రామస్తులు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ?కార్యక్రమంలో నాయకులు భూక్యా లక్ష్మణ్ నాయక్ ఏడీఈ రిటైర్డ్,గ్రామ సర్పంచ్ రాందాస్,ఉప సర్పంచ్ సరోజ వినోద్,మదన్ నాయక్,ప్రకాష్,రాజు నాయక్, సంతోష్ నాయక్ తిరుపతి,డాక్టర్ రవి వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు కావడం పట్ల యువత, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లు

**-ఏడవ తరగతిలో 15 సీట్లు**

**-బైపీసీ మొదటి సంవత్సరంలో 15సీట్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం**

శంకరపట్నం జూలై4 జనంసాక్షి
శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి జూలై 6న ఉదయం 9 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రత్యేక అధికారి మాధవి తెలిపారు. 7వ తరగతిలో 15, ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో 15 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో నేరుగా పాఠశాలకు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.





## గజసింగ వరం లో శానిటైజేషన్ కిట్ల పంపిణీ

**గంభీరావుపేట జూలై 04(జనం సాక్షి);**
గంభీరావుపేట మండలంలోని గజసింగ వరంలో శనివారం రోజు క్రిబ్ కో ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో శానిటైజేషన్ కిట్లను పంపిణీ చేశారు. సహకార వారోత్సవాలను పురస్కరించుకొని గంభీరావుపేట సింగిల్ విండో పరిధి గజసింగ వరంలో క్రిబ్ కో ఎరువుల కంపెనీ ప్రతినిధులు కిట్లను అందించారు. స్వచ్ఛత లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, హెల్త్ సెంటర్, గ్రామ పంచాయతీకు డస్ట్ బీన్ డబ్బాలు, కెమికల్ పాకెట్స్, బ్లీచింగ్, కార్మికుల కు హ్యాండ్ గ్లౌజ్ తదితర శనిటైజేషన్ సామాగ్రిని అందజేశారు. సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల, తాశీల్దార్ మారుతి రెడ్డి, క్రిబ్కో కరీంనగర్ జిల్లా మేనేజర్ కాశోజు హరీష్, సింగిల్ విండో సీఈఓ రాజిరెడ్డి, ఉప సర్పంచు భాస్కర్, డైరెక్టర్ లు బోయిని నర్సయ్య, చెరుకూరి మురళి, రైతులు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఉన్నారు.



## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

### నష్ట పరిహార చెల్లించాలి: రైతు నరసయ్య

గంభీరావుపేట జూలై 04(జనం సాక్షి);
విద్యుత్ షాక్ తో ఒక నిండు పాడేగేదు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది, వివరాల్లోకెళ్తే గంభీరావుపేట మండలంలోని గంగమ్మ ఆలయ సమీపంలో వీర వేణి నరసయ్య అనే రైతు విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెందింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం, మేతకు వెళ్లిన గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రవహిస్తున్న తీగను తాకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో పశువుల యజమానికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది.కొన్ని రోజుల కిందకొన్ని రోజుల కిందట గంగమ్మ గుడి వద్ద స్తంభాలు విరిగి విద్యుత్ వైర్లకు కరెంటు వస్తుందని ముందుగా "జనం సాక్షి"పేపర్లో వార్త వచ్చినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో 50వేల విలువగల ఒక నిండు గేదె ప్రాణాలు కోల్పోయింది, ఇప్పుడు దీనికి కారణం ఎవరని అక్కడి రైతులు ఆరోపిస్తున్నారు ఈ రైతుకు నష్టపరిహారం చెల్లించి అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని అక్కడి రైతులు కోరుతున్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**- రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం త్వరలో ప్రారంభం..**

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం నియోజకవర్గంలోని గురుకుల పాఠశాల పక్కన 26 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.శుక్రవారం రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏఈ నరేశ్, ఎంవీఆర్ కన్స్ట్రక్షన్స్ సీఈవో విజయ్ కుమార్, సీనియర్ ఇంజినీర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి నిర్మాణ ప్రణాళికలను వివరించారు. అనంతరం శనివారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారులతో కలిసి స్కూల్ నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించి, పనుల పురోగతిపై చర్చించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధునిక సౌకర్యాలతో ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందులో విశాలమైన తరగతి గదులు, అత్యాధునిక ప్రయోగశాలలు,



గ్రంథాలయం, క్రీడా మైదానాలు, బాలురు–బాలికలకు ప్రత్యేక సీనియర్, జూనియర్ హాస్టళు ,, సిబ్బంది నివాస గృహాలు, పేరెంట్స్ వెయిటింగ్ హాల్స్‌తో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు.ఈ ప్రాజెక్టు పనులను త్వరలోనే ప్రారంభించి 18 నెలల్లో పూర్తి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థ ద్వారా రామగుండం నియోజకవర్గ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ వసతి, శిక్షణ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.అదేవిధంగా, ఎన్టీపీసీ సంస్థ తన సీఎస్ఆర్ (సి ఎస్ ఆర్) నిధులను రామగుండం నియోజకవర్గ పరిధిలోనే ఖర్చు చేసి, ఈ ప్రాంత విద్య, మౌలిక వసతులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు మరింత సహకారం అందించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 4 (జనంసాక్షి) :** వేములవాడలో శనివారం తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు కురుమసంఘం పట్టణ అధ్యక్షుడు గుంటి కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు జక్కుల తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య నేటి తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకులన్నారు. అయన పోరాట పటిమ దున్నేవాడిదే భూమి అనే నినాదంతో రైతాంగ పోరాటంలో ప్రాణత్యాగం చేశాడన్నారు.అయన పుట్టిన కులంలో పుట్టడం గొప్ప వరంగా భావిస్తూన్నమన్నారు. తెలంగాణ సమాజానికి అయన స్ఫూర్తిదాయ కమన్నారు.ఒక్క కులానికే కాదు తెలంగాణ ప్రతి ఒక్క పౌరుడు గుర్తించాల్సిన వ్యక్తన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం ఉపాధ్యక్షులు పర్ష పరశు రాములు, జిల్లా కోశాధికారి వోల్లెం నాగరాజు, నాయకులు మ్యకల మల్లేశం, గాజర్ల బుగ్గయ్య, గాజర్ల మల్లేశం, సంబు సాగర్ పాల్గొన్నారు.





## ఎస్ ఐ ఆర్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

**- తహసిల్దార్ బసీరుద్దీన్. ఆరవ వార్డు సందర్శించిన తహసిల్దార్**

**సుల్తానాబాద్,జూలై 04(జనంసాక్షి) :**
ఎస్ ఐ ఆర్ సర్వే ను త్వరితగతిన క్షేత్రస్థాయిలో ఇంటింటికి పూర్తిచేయాలని తహసిల్దార్ బషీరుద్దీన్ సూచించారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని,6వ వార్డులో ఎస్.ఐ.ఆర్ సర్వే కార్యక్రమాన్ని తాసిల్దార్,బషీరుద్దీన్ సందర్శించి,ఎస్ ఐ ఆర్ పై పలు సూచనలు చేశారు. జి.పి. మహేందర్ రెడ్డి ,బీఎల్ఓ సరోజిని చేస్తున్న ఆరవవార్డును సందర్శించి సర్వే నిర్వహణ పారదర్శకంగా నిర్వహించి పూర్తి చేయాలని సంబంధిత బిఎల్ఓ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్,దేవేందర్ కుమార్,హేమన్ రాజ్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఏడవ వార్డులో ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం

**సుల్తానాబాద్,జూలై 04 (జనంసాక్షి) :**
ఎస్ ఐ ఆర్ ఓటర్ మ్యాపింగ్ పై శనివారం 7వ వార్డులో కౌన్సిలర్ ఉట్ల అరె ప్రదీప్ ఆధ్వర్యంలో బి ఎల్ ఓ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ నమోదు తో పాటు దొంగ ఓట్ల తొలగింపు పై చర్చించి పలు సూచనలు చేశారు. ప్రతి ఓటరుకు ఎస్ ఐ ఆర్ ఫారం అందించాలని, కౌన్సిలర్



వరప్రదీప్ తెలిపారు. మరణించిన వారితోపాటు రెండు ఓట్లు ఉన్న వారిని గుర్తించి తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు దాసరి విజయ్, మహిళ నాయకురాలు బండ రేఖ,గెల్లు చిరంజీవి తో పాటు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న తాళ్ళపల్లి మనోజ్ గౌడ్

**సుల్తానాబాద్,జూలై 04(జనంసాక్షి) :**
జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించగా,తాళ్లపల్లి మనోజ్ గౌడ్, హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, 19 ఏళ్ల వయసులోనే వెట్టిచాకిరి విముక్తి కోసం దేశ్ముఖ్,దొర లకు,విసునార్ లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహిస్తూ,వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం,భూమికోసం అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమరయ్య ని వారి జీవితాన్ని, వారి పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత సమాజంలో చైతన్యం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేశం,ఐలయ్య, బీసీ సంక్షేమ సంఘం నాయకులు స్వామి వివేక్ పటేల్,నల్లవెల్లి శంకర్,జిల్లా కురుమ సంఘం నాయకులు,వివిధ మండలాల కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.





## అంగన్వాడీలో పౌష్టికాహారం పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్**

**సుల్తానాబాద్,జూలై 04(జనంసాక్షి) :**
మండలంలోని ఐతరాజుపల్లి అంగన్వాడి 1 సెంటర్ లో శనివారం,తల్లుల ,టీచర్ మీటింగ్ ,అన్న ప్రాసన,అంగన్వాడి పిల్లలకు డ్రెస్సులు పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ మాట్లాడుతూ, పిల్లలకు బాలామృతం మంచి పౌష్టికమైన ఆహారం అందులో పోషకాలు ఉంటాయన్నారు. అంగన్వాడి లో బాలింతలకు కోడిగుడ్లు , పాలు పిల్లలకు బాలామృతం ఇస్తున్నారని స్పష్టం చేశారు. అంగన్వాడి లో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. క్రమశిక్షణ గల పిల్లలను వెంటనే ప్రీ ప్రైమరీ స్కూల్ కి పంపియ్యాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా ఇంగ్లీష్ మీడియం ఉందనీ, పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తేనే ప్రభుత్వ పథకాలు అందుతాయని గ్రామపంచాయతీ తీర్మానం చేశామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారని మంచి బోధన తెలుగు, ఇంగ్లీష్ బోధిస్తున్నారని తెలిపారు. అనంతరం పిల్లలకు డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, యుపిఎస్,హెడ్ మాస్టర్ రజని, అంగన్వాడి టీచర్ శ్రీలత, ప్రీ ప్రైమరీ టీచర్ ,అంగన్వాడి ఆయా ఆశా కార్యకర్త ప్రమీల పాల్గొన్నారు.

## వర్షాకాల ముందు జాగ్రత్తలు తెలిపిన - సర్పంచ్ రమాదేవి

**ఎలిగేడు,జూలై 04 (జనంసాక్షి) :**
శనివారము మండలం లోని ర్యాకల్‌దేవ్‌పల్లి గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు ను గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ క్లోరినేషన్ చేవించారు. వాటర్ ట్యాంకు కు చుట్టు పక్కల ఉన్న చెత్త చెదారమును



శుభ్రం చేయించారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు నీటి నిల్వలు లేకుండా చూడాలని,ఇచ్చిన డేట్ ల ప్రకారం క్లోరినేషన్ తప్పని సరిగా చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు.అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ బొడిగ శివకృష్ణ గౌడ్,తదితరులు ఉన్నారు.



## ప్రయాణ ప్రాంగణంలో ఆగని బస్సు

**- ప్రమాదం జరిగితేనే అధికారులు స్పందిస్తారా?**

**కోనరావుపేట(జనంసాక్షి):**
కొనరావుపేట మండల కేంద్రంలో పల్లె వెలుగు బస్సు ప్రయాణ ప్రాంగణంలో ఆగకపోవడంతో విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి బస్సు కదులుతుండగా ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నారు ఏదైనా ప్రమాదం జరిగితేనే అధికారులు స్పందిస్తారా.. అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రయాణ ప్రాంగణంలోనే బస్సు ఆగాలని ప్రయాణికులు, విద్యార్థులు కోరుతున్నారు

## చినుకు పడితే చిత్తడే..



**కోనరావుపేట(జనంసాక్షి):**
కొనరావుపేట మండల కేంద్రంలోని పదవ వార్డులో వర్షం పడితే నడవలేని పరిస్థితిలో రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయి ఎన్నికలప్పుడు అభివృద్ధి పనులు చేస్తాము అని చెప్పి.. తీరా గెలిచిన తర్వాత కనీసం పట్టించుకునే పోలేదు.గెలిచేంతవరకు హడావిడి చేసి కనీసం గ్రామపంచాయతీ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం విస్మయానికి గురిచేస్తుంది.ప్రజలకు సేవ చేయడానికి రాజకీయంలో వస్తే అభివృద్ధి చేయాలి.సాధ్యం కాకపోతే రాజకీయాల్లోకి రాకూడదు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. తక్షణమే అధికారులు పాలకవర్గం స్పందించి కోనరావుపేట మండల కేంద్రంలో రోడ్లను బాగు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏడవ వార్డులో అక్షర అభ్యాసం అన్న ప్రాసన కార్యక్రమం

**సుల్తానాబాద్,జూలై 04 (జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు యాదవనగర్ లో అంగన్వాడి సెంటర్లో శనివారం ఏడవ వార్డు కౌన్సిలర్ వర ప్రదీప్ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లో అన్నప్రాసన, అక్షర అభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ టీకే అరుణ,బండ రేఖ,గెల్లు చిరంజీవి దాసరి విజయ్,ఏడో వార్డు మహిళలు పాల్గొన్నారు.

